తూర్పు గోదావరి



వార్త

ఆదివారం 25, ఫిబ్రవరి 2018 8 పేజీలు

# ఘనంగా జాతీయస్థాయి సింపోజియం ప్రారంభం



**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** జేఎన్‌టీయూ ప్రాంగణంలో ఈఈఈ, సివిల్ ఇంజనీరింగ్, ఈసిఈ ఆధ్వర్యంలో జాతీయస్థాయి సింపోజియం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెక్టార్ కె.పూర్ణానందం, గౌరవఅతిథిగా రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, యూసిఈకె ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాదరాజు హాజరయ్యారు. రెక్టార్ మాట్లాడుతూ 72ఏళ్ల ఘనచరిత్రకల జేఎన్‌టీయూ ఇతర కళాశాలలకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఫెస్ట్‌లో పాల్గొని జ్ఞానసముపార్జన, నూతన సాంకేతిక పోకడలు తెల్సుకోవాలన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ సహజవనరులు ఉపయోగించుకుని దేశానికి ఉపయోగపడే పరిశోధనలపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంతో ఈఈఈ విభాగాధిపతి టీ.మురళీమోహన్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎం.స్వరూపరాణి, ఈసిఈ విభాగాధిపతి కె.పద్మప్రియ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు వీవీఎస్ మూర్తి, షమీంభాను, కె.రమాదేవి, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.